TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 184 | శనివారం 27-06-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

# డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

## ఈ మహమ్మారిని తరిమి కొట్టడంలో కలసి రండి


## ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు, నైతిక విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



### 2047 నాటికి మాదకద్రవ్య రహిత

# భారత్ సాధనే లక్ష్యం



- మాదకద్రవ్య రహిత దేశమే ధ్యేయం
- విక్రేతలపై కఠినంగా వ్యవహరించాలి
- సాంకేతికతతో పటిష్ట నిఘా
- ఏపీలో ఈగిల్ విభాగం సేవలు
- రైల్వే నెట్‌వర్క్ పరిధిలో తనిఖీలు

వచ్చే 2047 నాటికి మాదక ద్రవ్య రహిత భారత్ సాధనే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, పోలీసు ఉన్నతాధికారులు, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో విభాగాల అధికారులతో నార్కో కోఆర్డినేషన్ పై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి పిలుపు మేరకు సాంకేతికత సాయంతో పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్రాలకు సూచించారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలు సరఫరా, విక్రయం చేసే వారిపై జీరో టోలరెన్స్ గా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

**అవగాహన అవసరం**

హాట్ స్పాట్లను గుర్తించి కట్టుదిట్టమైన నిఘా ఉంచి కింగ్ పిన్ లను పట్టుకోవడంతో పాటు వారికి సకాలంలో శిక్షపడేలా చూడాలని అమిత్ షా పేర్కొన్నారు. ప్రత్యేక రోడ్డు మ్యాప్ ను రూపొందించుకోవడంతో పాటు కమ్యునిటీ పోలీసింగ్ ను మరింత పెంపొందించుకోవాలని రాష్ట్రాలకు స్పష్టం చేశారు. అదే విధంగా మాదక ద్రవ్యాల సేవనం, సరఫరా, విక్రయాల వల్ల కలిగే అనర్థాలు గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించాలని చెప్పారు.

2లో

## డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం

- యువశక్తే దేశానికి పెట్టుబడి
- మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం
- స్నేహితుల ఒత్తిడి వల్లే వ్యసనాలు
- 'ఈగిల్' టాస్క్‌ఫోర్స్ ఘనత
- పట్టుబడితే కఠిన శిక్షలు తప్పవు



2లో

## తులం బంగారం కాదు..

### తులం ఇనుము కూడా ఇవ్వరు: కేటీఆర్




2లో..

## 'ఫ్రైడే - డ్రైడే'

### రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలి: డిప్యూటీ సీఎం పవన్



2లో

## పొగాకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వం గట్టి భరోసా



- మార్కెట్ పరిస్థితులపై నిరంతర నిఘా ఉంచాలి
- కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష
- కిలో పొగాకు రూ.200 కంటే తగ్గకుండా చూడాలి
- ఖరీఫ్ సీజన్ ఎరువుల లభ్యతపై పర్యవేక్షణ అవసరం
- రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

వర్జీనియా పొగాకు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా కొనుగోలు ప్రక్రియను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షించాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సరాసరి ధర కిలోకు రూ.200 కంటే తక్కువ ధరకు కొనుగోళ్లు జరిగేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని కలెక్టర్లను కోరారు.

2లో

## డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు: భట్టి విక్రమార్క

**డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు విజ్ఞప్తి చేసిన భట్టి విక్రమార్క. తల్లిదండ్రులు పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని సూచించారు. డ్రగ్స్ ముఠాలపై పోలీసులు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నారని ప్రశంసించారు.**


హైదరాబాద్: విలువైన జీవితాన్ని డ్రగ్స్ బారిన పడి నాశనం చేసుకోవద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క (దీప్తుఁఱ ఎఱనిత్తీుఝుతీస్ఝు) అన్నారు. శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, సినీనటులు రామ్ పోతినేని, మీనాక్షి చౌదరి పాల్గొన్నారు.

"తల్లిదండ్రులు తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తారు. ఈ ప్రభుత్వం కూడా వారిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తోంది. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నారు. తమ జీవితాలను రిస్క్‌లో పెట్టి డ్రగ్స్ ముఠాలను పట్టుకుంటున్నారు.



2లో

## ఆర్టీసీ డ్రైవర్‌పై కత్తులతో దాడి.. తీవ్రగాయాలు



పెద్దపప్పూరు: అనంతపురం జిల్లాలో ఆర్టీసీ డ్రైవర్‌పై కత్తులతో దాడి జరిగింది. పెద్దపప్పూరు మండలం వరదాయపల్లెలో ఈ ఘటన చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ వెంకట నారాయణపై దుండగులు కత్తులు, కొడవళ్లతో దాడికి పాల్పడ్డారు. దీంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం వెంకట నారాయణను అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సంపాదకీయం

## ఫిరాయింపులు: భలే ఖరీదైన బేరాలు!

కాల వైపరీత్యం! నిన్నటిదాకా తాము విమర్శించిన పార్టీలోనే నేడు చేరిపోతున్న ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగిపోతోంది. ఇటీవల బెంగాల్, మహారాష్ట్రలో చోటుచేసుకున్న తృణమూల్ కాంగ్రెస్, శివసేన ఎమ్మెల్యే, ఎంపీల ఫిరాయింపులే అందుకు నిదర్శనాలు. ఎటువంటి సంకోచాలు లేకుండా.. చేరిన క్షణమే, ఆ పార్టీ నాయకులతో బహిరంగంగా, చాలా కాలం తరువాత కలుసుకున్న పాత మిత్రుల్లా వ్యవహరిస్తున్నారు! ప్రజలు ఏమనుకుంటున్నారనేది ఈ ఎమ్మెల్యేలు, ఎంపీలకు పట్టడం లేదు!

నిజానికి ఫిరాయింపులు అనేవి కొత్త రాజకీయ పరిణామాలు కానేకావు. భారతదేశ రాజకీయాలలో పార్టీ ఫిరాయింపులకు దశాబ్దాల చరిత్ర ఉన్నది. ఈ నీతిబాహ్య రాజకీయాల పట్ల ఇప్పుడు ప్రజల్లో ఎటువంటి పట్టింపు లేకపోవడమే దిగ్భ్రాంతికరం. ఫిరాయింపులకు పాల్పడినవారు తమను ఎన్నుకున్న ఓటర్లకుగానీ, విశాల ప్రజానీకానికిగానీ తమ నిర్ణయంపై ఎటువంటి వివరణ ఇవ్వడం లేదు. రాజకీయాలు వ్యాపార లావాదేవీల వ్యవహారమయ్యాయి. ఫిరాయింపుదారులకు, వారిని చేర్చుకున్న పార్టీకి మధ్య కుదిరిన ఒప్పందానికి షరతులు ఏమిటో ప్రతి ఒక్కరికీ తెలుసు. రాజ్య వ్యవస్థ ఆర్థిక వనరులు అందుబాటులో ఉండడమనేది కూడా సదరు ఒప్పందంలో భాగంగా ఉంటోంది. ఇటీవల పార్టీ ఫిరాయించిన శివసేన ఎంపీ ఒకరు ఇలా చెప్పారు: 'నా నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు సాధించుకోవాలంటే నేను పార్టీ మారడం తప్పనిసరి'.

ఫిరాయింపులను ప్రజల తీర్పును వంచించడంగా ఎవరూ ఇంకెంత మాత్రం భావించడం లేదు. అవి సాధారణ వ్యవహారాలైపోయాయి. అధికార సాధనకు ఫిరాయింపులూ మరొక మార్గమని ప్రజలు అంగీకరిస్తున్నారు! ఫిరాయింపులపై విమర్శలకు బీజేపీ మద్దతుదారులు అదే రీతిలో ప్రతిస్పందిస్తున్నారు: కాంగ్రెస్ విషయమేమిటి? దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఫిరాయింపులు జరగలేదా? 'ఆయారామ్, గయారామ్' అనే పరిహాసం ప్రాచుర్యంలోకి వచ్చింది నరేంద్ర మోదీ అధికారంలోకి రావడానికి చాలా కాలం ముందే కాదూ?

'అవును' అనేదే పై ప్రశ్నలన్నిటికీ సమాధానం. ఫిరాయింపులు భారత ప్రజాస్వామ్యమంత పాతవి. కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో ప్రతిపక్షాల ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వాలను రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా బర్తరఫ్ చేశారు. పదవుల కోసం పార్టీ మారిన శాసనసభ్యులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రాజకీయ అవకాశవాదం బాగా వర్ధిల్లింది. నాయకులు పార్టీలు మారడంపై విమర్శలు రావడం పరిపాటి. అయితే ఆ విమర్శలకు పాలకపక్షం వారు ప్రతిస్పందిస్తూ 'గతంలో మీరూ అదే చేశారు కదా' అని పాత విషయాలను బయటకు తీసి ఎత్తిపొడవడం కూడా అంతే పరిపాటి. నాయకులు పార్టీలు మారడం అనేది కొత్తేమీ కాదు. ఇప్పుడు అసలు సమస్యేమిటంటే ఆ ఫిరాయింపుల స్వభావం పూర్తిగా మారిపోవడమే. కాంగ్రెస్ హయాంలో ఆధిపత్య పార్టీ వ్యవస్థకు తార్కాణంగా ఫిరాయింపులు ఉండేవి. ఇప్పుడు ఒక సర్వాధిపత్య పార్టీని సృష్టించి సుస్థిరం చేసే వ్యూహంలో భాగంగా ఫిరాయింపులు జరుగుతున్నాయి.

నాటి నేటి ఫిరాయింపులలో ఈ వ్యత్యాసం సమకాలీన రాజకీయాల్లో ఒక ముఖ్యమైన మార్పును వివరిస్తుంది. గత దశాబ్దకాలంలో నరేంద్రమోదీ, అమిత్‌షాల నేతృత్వంలోని బీజేపీ ఒక శక్తిమంతమైన ఎన్నికల యంత్రంగా ఆవిర్భవించింది. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇదొక అపూర్వమైన విషయమే, సందేహం లేదు. సంస్థాగత బలం, ఆర్థిక వనరులు, కమ్యూనికేషన్ సాధనాలు, నాయకత్వ నిర్మాణం మొదలైన అంశాలలో ఈ బీజేపీకి సమస్థాయి పార్టీ మరేదీ లేదు. ఎన్నికలలో బీజేపీ సాధిస్తున్న అప్రతిహత విజయాలకు ఆ శక్తి సామర్థ్యాలే కారణమని అంగీకరించవలసి ఉన్నది. అయితే ఆ ఘన విజయాలు ఒక కొత్త రాజకీయ తర్కాన్ని కూడా సృష్టించాయి. ఎన్నికల్లో విజయం సాధించడం ఇంకెంత మాత్రం అధికారంలో కొనసాగేందుకు ఒక మార్గం కాదు. దేశవ్యాప్తంగా సమస్త ఎన్నికలలోనూ విజయం సాధించడమే బీజేపీకి లక్ష్యంగా మారింది. ఈ దృక్కోణం నుంచి చూసినప్పుడు ఫిరాయింపులు కేవలం యాదృచ్ఛిక సంఘటనలు కాదు, అవి పార్టీలను స్వాధీనపరచుకునే వ్యూహాలు.

ఫిరాయింపులు జరిగిన పద్ధతిని చూడండి.. జ్యోతిరాదిత్య సింధియా, ఆయన విధేయులు కాంగ్రెస్ నుంచి నిష్క్రమించిన తరువాత మధ్యప్రదేశ్‌లో ఆ పార్టీ ప్రభుత్వం పడిపోయింది. మహారాష్ట్రలో శివసేన తొలి చీలికను చవిచూసింది. ఆ తరువాత ఎన్సీపీ చీలిపోయింది. ఈశాన్య రాష్ట్రాలలో ప్రత్యర్థి పార్టీల నాయకులు, శాసనసభ్యులను చేర్చుకోవడం ద్వారా బీజేపీ అక్కడ క్రమంగా విస్తరించింది. ఇప్పుడు పలు ఈశాన్య రాష్ట్రాలలో అధికారంలో ఉన్నది. శాసనసభలలో సంఖ్యా బలాన్ని పెంచుకోవడం కంటే ప్రత్యర్థి పార్టీలను అన్ని విధాలా దెబ్బతీయడమే బీజేపీ అసలు లక్ష్యం. భవిష్యత్తులో తనకు ఏ విధమైన సవాళ్లు రాకుండా ఉండేందుకు బీజేపీ చాలా పకడ్బందీగా వ్యవహరిస్తోంది. సైద్ధాంతిక నిబద్ధత, కార్యకర్తల విధేయత పరిపూర్ణంగా ఉన్న పార్టీ తమది అని ఒకప్పుడు సగర్వంగా చెప్పుకున్న బీజేపీ, ఇప్పుడు ప్రత్యర్థి పార్టీల నాయకులు, కార్యకర్తలను పెద్ద ఎత్తున చేర్చుకుంటున్నది. భారతీయ జనతా పార్టీ నిజానికి 'భర్తీ జనతా పార్టీ' అని పలువురు వ్యంగ్యంగా విమర్శిస్తున్నారు. ఈ పరిహాసంలో సత్యం ఉన్నది.

వాజపేయి నాయకత్వంలో బీజేపీ ఇతర పార్టీలతో పొత్తులు, సామాజిక సంకీర్ణాలు, ఓటర్లను ఆకట్టుకోవడం ద్వారా విస్తరించింది. ప్రజలను ఒప్పించడం ద్వారానే రాజకీయ విస్తరణ సాధ్యమని వాజపేయి విశ్వసించారు. అయితే మోదీ--షాల నేతృత్వంలోని బీజేపీ రాజకీయ విస్తరణకు ఎమ్ అండ్ ఏ (మెర్జర్స్ అండ్ అక్విజిషన్స్) నమూనాను అనుసరిస్తోంది. నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను పార్టీలో చేర్చుకోవడం, కొన్ని సందర్భాలలో పార్టీలకు పార్టీలనే కలుపుకోవడం ద్వారా విస్తరిస్తోంది. వాజపేయి, మోదీ నమూనాలు రెండిటికీ పార్టీ పెరుగుదలే లక్ష్యం. అయితే అందుకు అనుసరించిన పద్ధతులు మౌలికంగా భిన్నమైనవి.

రాజకీయవేత్తలు సాధారణంగా విజయవంతమైన పార్టీల వైపు ఆకర్షితులవుతారని బీజేపీ మద్దతుదారులు వాదిస్తారు. ఈ వాదన నిస్సందేహంగా నిజమే.

# ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలపై దృష్టి సారించాలన్నారు. అమరావతిలో రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయంతో పాటు విశాఖలో జిల్లా కేంద్రీయ గ్రంథాలయం, మంగళగిరిలో స్కిల్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ఇందుకు సంబంధించిన భవన నమూనాలను మంత్రి పరిశీలించారు. వచ్చే నెలలో అమరావతిలో రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని లోకేశ్? తెలిపారు.విశ్వవిద్యాలయాల అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. వర్సిటీల్లో 1,523 అధ్యాపక పోస్టులకు లక్షా 89 వేల 316 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వివరించారు. ప్రతి దరఖాస్తు డేటాను పరిశీలించాలని స్పష్టం చేశారు. వర్సిటీ యూనిట్‌గా నియామకాలు చేపడుతున్నందున సెలక్షన్ కమిటీల ఎంపికకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని తెలిపారు. పీఎం సేతు పథకం కింద రాష్ట్రానికి ఐదు క్లస్టర్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇందులో ఉక్కు, నౌకల నిర్మాణం, పెట్రోకెమికల్ క్లస్టర్ ఏర్పాటుకు అర్సెలర్ మిట్టల్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు.

పునరుత్పాదక ఇంధనం, ఫార్మా, ఆక్వా, శ్రీసిటీ క్లస్టర్లలో పీఎం సేతు పథకం కింద ఐటీఐలను బలోపేతం చేయాలని సూచించారు. ఐటీఐలలో ఏఐ ల్యాబ్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణ కోర్సులు పూర్తి చేసిన వారికి ఓంక్యాప్ ద్వారా జపాన్‌లో ఉద్యోగాలు కల్పించడంపై దృష్టి సారించాలని తెలిపారు. ఓంక్యాప్ ద్వారా 146మందికి విదేశీ ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. ప్రతి 3 నెలలకోసారి నియోజకవర్గాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఉద్యోగ మేళాలతో ఇప్పటి వరకు లక్ష 30వేల మందికి ఉద్యోగులు కల్పించినట్లు అధికారులు చెప్పారు. ఉద్యోగ మేళాలను రాష్ట్ర స్థాయి కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలకు ఈ ఏడాది 1.06లక్షల మంది విద్యార్థులు వచ్చారని మంత్రి లోకేశ్?కు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో 7 వేల 620 ప్రాథమికోన్నత బడులు ఉండగా 3వేల 515 పాఠశాలల్లో గరిష్ఠ సామర్థ్యం మేర విద్యార్థులు ప్రవేశాలు పొందారని చెప్పారు. విద్యా రంగంలో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగానే విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని, ఈ ఏడాది 159 పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా మారాయని తెలిపారు. సెప్టెంబరు 5 నుంచి 175 లీప్ పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు గణితం, సామాన్యశాస్త్రం సబ్జెక్టులకు సంబంధించి ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రీ పైలట్ ప్రాజెక్టుగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# 'ఫ్రైడే - డ్రైడే'

### రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలి: డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులను ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, దోమల నియంత్రణ చర్యలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, కమిషనర్ కృష్ణతేజ ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడారు.

ప్రజారోగ్య పరిరక్షణను ప్రతి గ్రామ పంచాయతీ అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని.. అన్ని పంచాయతీల్లోనూ బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు తగిన మోతాదులో అందుబాటులో ఉంచాలని పవన్ ఆదేశించారు. ముఖ్యంగా వర్షపు నీరు, మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవటం ద్వారా... దోమల వ్యాప్తిని కట్టడి చేయాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ, రోజు వారీ చెత్త సేకరణ శాస్త్రీయపద్ధతిలో నిర్వహించాలని, ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని.. ప్రతి శుక్రవారం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి మురుగునీటి నిల్వలను తొలగించే ఏర్పాటు చేయాలన్నారు. దోమలు పెరిగితే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని.. ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులు, మైక్ అనౌన్స్ మెంట్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తాగునీటి సరఫరా వ్యవస్థపై పర్యవేక్షణ ఉండాలని.. పైపు లైన్లలో లీకేజీలు లేకుండా చూడాలని ఆదేశించారు.

# డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు: భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

ఈ కేసుల్లో దొరికితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఈగల్ ఫోర్స్ సంపూర్ణంగా పనిచేసేలా అన్ని వసతులు కల్పించాం. డ్రగ్స్ కట్టడికి ఎలాంటి కఠిన నిర్ణయమైనా తీసుకుంటాం. తెలంగాణలో పుట్టిపెరగడం ఓ భరోసాగా భావించే పరిస్థితులు కల్పిస్తున్నాం. సమాజంలో పరివర్తన రాకుంటే ఎన్ని చట్టాలు చేసినా ప్రయోజనం శూన్యం. సినీ నటులు ఇచ్చే సందేశం సమాజంలోకి బలంగా వెళ్తుంది" అని భట్టి విక్రమార్క అన్నారు.

# తులం బంగారం కాదు..

### తులం ఇనుము కూడా ఇవ్వరు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

పరిగి: ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వికారాబాద్ జిల్లా పరిగిలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి కొత్తగా పథకాలేవీ తేలేదన్నారు. రూ.12వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని.. విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన రేవంత్.. కనీసం లక్షాధికారులను చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం కాదు కదా.. తులం ఇనుము కూడా ఇవ్వదని ఎద్దేవా చేశారు.



2047 నాటికి మాదకద్రవ్య రహిత

# భారత్ సాధనే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

**రాష్ట్రంలో పటిష్ట నిఘా**

విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ వీడియో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఏపీలో ఈగిల్ పోలీసు విభాగం సమర్ధవంతంగా పనిచేస్తోందని తెలిపారు. ఒకప్పుడు గంజాయి ప్రాంతంగా పేరుపొందిన ఆంధ్రప్రదేశ్ నేడు మాదకద్రవ్యాల నియంత్రణ అమలులో జాతీయ స్థాయిలో ఒక ఆదర్శప్రాయమైన ప్రమాణంగా నిలిచిందని వివరించారు.

**సురక్షిత డేటా సెంటర్**

రైల్వే నెట్‌వర్క్ ద్వారా జరిగే రవాణాను అడ్డుకోవడానికి ప్రతి జిల్లాలో వారానికి మూడుసార్లు స్థానిక పోలీసులు, ఈగిల్, శునక దళాలతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సాయి ప్రసాద్ తెలిపారు. మంగళగిరిలోని ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకమైన డేటా సెంటర్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వీడియో సమావేశంలో ఈగల్ చీఫ్ ఆకె రవికృష్ణ, ఎస్పి కెయం. మహేశ్వర రాజు, ఎన్సిబి అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం




మొదటి పేజీ తరువాయి

దేశంలో అత్యంత శక్తివంతమైన మానవ వనరులైన యువశక్తి భగ్నం కాకుండా, రాబోయే తరాల అభివృద్ధికి వారిని ఒక పెట్టుబడిగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హోంమంత్రి యువతకు, తల్లిదండ్రులకు కీలక సందేశాన్ని ఇచ్చారు. మాదకద్రవ్యాల జోలికి ఎవరూ పోకూడదనే ఉద్దేశంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ యాంటీ నార్కోటిక్ క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నాయని తెలిపారు.

**యువత అప్రమత్తంగా ఉండాలి**

దేశంలో దాదాపు 3.5 నుండి 4 కోట్ల మంది గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని, ముఖ్యంగా 13 నుండి 18 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా దీనికి ఆకర్షితులవుతున్నారని హోం మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం స్నేహితుల ఒత్తిడి వల్లే 60 నుంచి 70 శాతం మంది వీటికి బానిసలవుతున్నారని, ఇలాంటి అలవాట్లు చేసే స్నేహితులు శత్రువులతో సమానమని హెచ్చరించారు. ఎన్నో కష్టాలకోర్చి చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశలను యువత అపహాస్యం చేయవద్దని కోరారు. గంజాయి రవాణా, సాగును అరికట్టడానికి 450 మంది సిబ్బందితో పనిచేస్తున్న 'ఈగిల్' టాస్క్ ఫోర్స్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని కొనియాడారు. గతంలో ఏజెన్సీ పరిధిలో జరిగిన గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించి ప్రస్తుతం 'జీరో కల్టివేషన్' సాధించామని స్పష్టం చేశారు.

**నిఘా, కఠిన చట్టాలు**

డ్రగ్స్ రవాణా చేసినా, దగ్గర పెట్టుకున్నా ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని, పట్టుబడితే కనీసం ఆరు నెలల జైలు శిక్ష తప్పదని హోం మంత్రి హెచ్చరించారు. విజయవాడ కమిషనరేట్ పరిధిలో సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 1972 నెంబర్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ కార్యదర్శి ఎ. సూర్యకుమారి మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ దుర్వినియోగం పెరగడం ఆందోళనకరమని, దీనిని మొక్కలోనే తుంచివేయాలని పిలుపునిచ్చారు. స్మార్ట్‌ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ప్రతి ఒక్కరూ డిజిటల్ ప్రతిజ్ఞలో భాగస్వామ్యం కావాలని కోరారు.

**డ్రగ్స్ రహిత సమాజం**

20 సూత్రాల కార్యక్రమ అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత పర్యవేక్షణలో గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. 'ఆపరేషన్ గరుడ', 'ఆపరేషన్ ఈగల్', 'ఆపరేషన్ వజ్రాయుధం' ద్వారా డ్రగ్స్ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. ఈగల్ వింగ్ ఎస్పీ కె. నగేష్ కుమార్ మాట్లాడుతూ, యువతను రక్షించడం కోసమే ఈగల్ అనే ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని, డ్రగ్స్ వ్యాపారం చేసేవారు వెంటనే రాష్ట్రం విడిచి వెళ్ళాలని హెచ్చరించారు. అనంతరం నా దేశాన్ని మాదక ద్రవ్యరహితంగా మార్చడానికి కృషి చేస్తానని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశా, ఎస్పీ జి. స్వరూపారాణి, అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పొగాకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వం గట్టి భరోసా

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలాని, కలెక్టర్లు, అధికారులతో శుక్రవారం మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పొగాకు కొనుగోళ్లు, ఎరువుల పంపిణీ ఏర్పాట్లపై సమీక్షించారు.

**ధరల పర్యవేక్షణ, ఎరువుల లభ్యత**

పొగాకు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పారదర్శకంగా కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ దృష్ట్యా రాష్ట్రంలో యూరియా, డీఏపీ సహా అన్ని రకాల ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా నిల్వలు, రవాణాపై పర్యవేక్షణ కొనసాగించాలని, కృత్రిమ కొరత, అధిక ధరలకు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఉత్పత్తి పరిమాణం నిర్ణయం**

ఇటీవల జరిగిన పొగాకు బోర్డు 168వ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ప్రస్తావించారు. 2026-27 పంట సంవత్సరానికి మార్కెట్ పరిస్థితులు, అంతర్జాతీయ డిమాండ్, రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు ఉత్పత్తి పరిమాణాన్ని సుమారు 81 మిలియన్ కిలోలకు నిర్ణయించినట్లు తెలిపారు. మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం, కొనుగోలు విధానంలో పారదర్శకత పెంచడం కోసం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

**రైతుల ప్రయోజనాలే ప్రాధాన్యం**

రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర, ఖరీఫ్ రైతులకు సకాలంలో ఎరువుల సరఫరా జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

# గంభీరావుపేట అడవుల్లో అల్లనేరేడు విత్తన బంతులు వెదజల్లిన ప్రకృతి బ్లెస్సీ

**- చిన్న చేతుల పెద్ద సంకల్పం ప్రకృతి బ్లెస్సీ పచ్చని ప్రయాణం**





రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 26 ప్రజా దివాస్
వయసు చిన్నదైనా పర్యావరణం పై చూపిన ప్రేమ హిమాలయమంతా, విత్తన బంతులతో అడవులను పెంచేందుకు బ్లెస్సి వేసిన అడుగులు చిరస్మరణీయం, అడవుల్లో వేసే ప్రతి విత్తు భావితరాలకు భవిష్యత్తు,తన తండ్రి ప్రకృతి ప్రకాష్ బాటలో తాను నడుస్తూ ప్రకృతితో పచ్చనిబంధం తో పయనిస్తుంది, తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికురాలు ప్రకృతి బ్లెస్సీ (12 )సం, రాజన్న సిరిసిల్ల జిల్లా బద్దెనపల్లి గురుకులంలో ఈ సంవత్సరం ఏడవ తరగతి చదువుతున్నది,చిన్నతనం ఉండే ప్రకృతిని రక్షించేందుకు చిన్ని చేతులతో మూడు సంవత్సరాల వయసు నుండే లక్షల విత్తనాలను సేకరించి విత్తన బంతులను చేసి అడవికి అందించింది, విత్తన బంతులు తయారుచేసి 9 సంవత్సరాలుగా అడవుల్లో చల్లడం ద్వారా కేంద్ర రాష్ట్ర అవార్డులను సైతం అందుకుంటుంది, తన తండ్రి పర్యావరణ ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్ మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామాయణం ఆదర్శంగా తీసుకొని, ప్రకృతి పచ్చదనం అడవులు సంరక్షణ కోసం అడుగులు వేసింది. వనజీవి సినిమాలోను సైతం ప్రకృతి బ్లెస్సి కి అవకాశం లభించింది. మన జీవి సినిమాకు లభించిన గద్దర్ అవార్డును సైతం సినిమా డైరెక్టర్ వేముగంటి అవార్డును ప్రేమతో ప్రకృతి బ్లెస్సి చేతికి గవర్నర్ కార్యాలయంలో అందించారు.చిన్నారి బ్లెస్సి భావి తరతరాలకు పచ్చని ప్రకృతిని అందించారని,గంభీరావుపేట పెద్దమ్మ అడవులలో అల్లనేరేడు , సీతాఫల్, చింత, పులిచింత, నేరేడు విత్తనాలను మరియు విత్తన బంతులను వెదజలింది, ఈ సంవత్సరం అల్లనేరేడు చెట్ల క్రింద రాలిన విత్తనాలను మరియు తన తండ్రి కొనుగోలు చేసిన అల్లనేరేడు విత్తనాలను దాదాపు పదివేల విత్తనాలు మరియు విత్తన బంతులను అడవులలో వెతుజల్లింది, గత సంవత్సరం రాజన్న సిరిసిల్ల జిల్లా లోని , మానాల, శివగలపల్లి, లింగంపేట రుద్రంగి, జగిత్యాల జిల్లా కొండగట్టు అడవులలో సైతం విత్తనాలను వెదజల్లింది, బ్లెస్సి చిన్ననాటి నుండి పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడాలని లక్ష్యంతో, విత్తనాలను సేకరించి విత్తన బంతులుగా చేస్తుంది, తన తండ్రి పర్యావరణ ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్ సహకారంతో, తాను తయారు చేసిన సీడ్ బాల్స్ లను డ్రోన్ సహాయంతో తెలంగాణ ,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోనీ అడవులలో వేయించింది, ప్రకృతిలోని అడవులు మన ప్రాణమని అడవి జీవులను అడవులను కాపాడాలని వేడుకుంటుంది, ఈ భూమిపై మనుషులు లేకుంటే చెట్లు జీవిస్తాయి కానీ చెట్లు లేకుంటే మనుషుల జీవించలేరని ప్రతి ప్రాణికి పచ్చని ప్రకృతి ఎంతో ముఖ్యమని ప్రకృతి మనకు ప్రాణమని, అడవులను కాపాడాలని కోరింది, కొండలు కోణలు గుట్టలు ప్రకృతి మనకు ఇచ్చిన వరం కాబట్టి తుఫాను వరదలను తట్టుకునేందుకు ప్రకృతి ఏర్పాటు చేసిన గుట్టలను కాపాడాలని ప్రకృతిని రక్షించాలని కోరింది.. అడవులు గుట్టలు కనుమరుగవడంతోని కరువులు మన కళ్ళారా చూస్తున్నామనీ, ప్రకృతిని మోడు చేయవద్దని వేడుకొంది.. భావి తరతరాల జీవకోటి కి పచ్చని ప్రకృతిని అందించే బాధ్యత మనదని చిన్నారి ప్రకృతి బ్లెస్సి వివరించింది, బ్లెస్సి తో పాటు తన తండ్రి ప్రకృతి ప్రకాష్ ఆవునూరు హరిణి, సుజాత , అనసూయ, జాన్సన్, పాల్గొన్నారు,

# డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ముందుకు..

**- యువత, విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి**
**- తమ భవిష్యత్ ప్రణాళిక వైపు పయనించాలి**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల కేంద్రంలో కార్యక్రమం**
**- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ**
**- ఆలోచింపజేసిన విద్యార్థుల ప్రదర్శనలు**
**- డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ**



రాజన్న సిరిసిల్ల, జూన్ -26 ప్రజా దివాస్
డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై జిల్లావ్యాప్తంగా వివిధ విద్యాలయాల్లో వారం రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుంచి పద్మనాయక కల్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, నష్టాలపై స్కూల్ విద్యార్థులు, సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి. డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. వివిధ స్టాళ్లను అతిథులు పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట సే నో టూ డ్రగ్స్.. సే ఎస్ టూ లైఫ్ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన చేశారని గుర్తు చేశారు ఇందులో భాగంగా డ్రగ్స్ ను నిర్మూలించేందుకు రాష్ట్రంలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి విస్తృతంగా దాడులు చేస్తుందని తెలిపారు. యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు.యువత సన్మార్గంలో వెళ్లేలా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బాట ను వీడండి.. మైదానం బాట పట్టండి అని సీఎం పిలుపు నిచ్చారని గుర్తు చేశారు. యువత సన్మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ పై దాడులు, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. పోలీస్ శాఖ శాంతి భద్రతల తో పాటు పోలీసులు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారని, హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని, సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు. యువత, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా ఒలింపిక్స్ లో పతకాలు సాధించేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకువచ్చారని తెలిపారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో సీఎం కప్ పేరిట జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వచ్చేలా కృషి చేశారని అభినందించారు. యువత, విద్యార్థులు ఏదో ఒక హాబీ తో ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లా కోసం కార్యాచరణ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు తమకు నచ్చిన అంశాల్లో రాణించాలని పేర్కొన్నారు అందరికీ శారీరక, మానసిక ఆరోగ్యం చాలా అవసరమని వివరించారు. దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వారు అందరూ దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ కు బానిస కావద్దని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు ఖాళీగా ఉండవద్దని, తమకు నచ్చిన అంశాల్లో సమయం కేటాయించాలని సూచించారు. విద్యార్థులు చదువులో.. యువత తాము ఎంచుకున్న రంగం లేదా ఉద్యోగంలో ఉండాలని సూచించారు. ఎవరైనా మానసికంగా ఇబ్బంది పడితే సైకాలజిస్ట్ ను సంప్రదించాలని తెలిపారు. డ్రగ్స్ కు బానిస అయిన వారిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం కు తరలించాలని సూచించారు. డ్రగ్స్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థులు యువత తమ అనుకున్న లక్ష్యాలు సాధించాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అన్ని విద్యాలయాలు, అన్ని గ్రామాలు మున్సిపాలిటీలు డ్రగ్స్ రహితం కావాలని పేర్కొన్నారు. ఆ దిశగా పక్కా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908, కంట్రోల్ రూం నంబర్ 8712671111, 112 నంబర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్ బీ డీఎస్ పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో ఇంటింటి ఓటరు సర్వే.. సద్వినియోగం చేసుకోవాలన్న సర్పంచ్ .రుద్రవరంలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభంలో పాల్గొన్న సర్పంచ్ ఊరాడి సునీత రాజిరెడ్డి




వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 26
వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ూ×=) శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ ఊరాడి సునీత రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని, అర్హత ఉండి ఓటు హక్కు లేనివారు, ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువత వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే, గతంలో ఉన్న ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా, ఫోటోలలో ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి, మరణించిన వారి పేర్లను తొలగించుకోవడానికి ఈ కార్యక్రమం ఒక మంచి అవకాశం అని ఆమె వివరించారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఇంటికీ వచ్చి వివరాలను సేకరిస్తారని, గ్రామస్తులందరూ సహకరించి తమ వివరాలను పరిశీలించుకోవాలని కోరారు. ప్రతి అర్హుడు బాధ్యతగా తమ పేరును ఓటరు జాబితాలో చేర్చుకుని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బెజగం మహేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రేగుల సంతోష్ బాబు నియామకం ఓబీసీల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్న సంతోష్ బాబు



వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 26
రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా వేములవాడ పట్టణానికి చెందిన రేగుల సంతోష్ బాబు నియామకమయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర అధికార ప్రతినిధి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెన్నమనేని వికాస్, బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణలకు రేగుల సంతోష్ బాబు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న రోజుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారతీయ జనతా పార్టీ, ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. ఓబీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన వివిధ సంక్షేమ పథకాలు, లబ్ధి చేకూరేలా క్షేత్రస్థాయిలో రాజీలేని పోరాటాలు చేస్తామని సంతోష్ బాబు స్పష్టం చేశారు.

## వేములవాడలో వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ /ప్రజాదివాస్ జూన్ 26
వేములవాడ పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవ వేడుకలు వైభవంగా సాగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు ఎలాంటి కీడు, అనర్థాలు కలగకుండా గ్రామదేవతలు, కులదేవతలకు ప్రతి ఏటా బోనాలు సమర్పించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమని కొనియాడారు. ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు నిండాలని, రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖశాంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ మహోత్సవంలో తమను భాగస్వాములను చేసిన ముదిరాజ్ కుల సంఘం నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటర్ల నమోదు ప్రక్రియ జరగాలి ఆర్డీవో ప్రభాకర్..

ప్రజాదివాస్



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని పోలింగ్ కేంద్రం నంబర్ 218ను శుక్రవారం ఆర్డీవో ప్రభాకర్ సందర్శించి, ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో కొనసాగుతున్న ఓటర్ల గణన, నమోదు ప్రక్రియను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అలాగే నమోదులో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజుకు ఎన్యుమరేషన్ ఫారాన్ని ఆర్డీవో ప్రభాకర్ అందజేశారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ముమ్మర సవరణ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల శాఖ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జింక ఢీకొని దంపతులకు గాయాలు..

ప్రజాదివాస్



కామారెడ్డి జిల్లా దేవన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు గాయపడగా, భర్తకు కాలు విరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, ఉప్పలవాయి గ్రామానికి చెందిన మేదరి శ్రీనివాస్ (40), ఆయన భార్య మేదరి గంగామణి (30) స్కూటీపై కామారెడ్డి నుంచి తమ స్వగ్రామం ఉప్పలవాయికి వెళు_న్నారు. ఈ క్రమంలో వడ్లూరు రోడ్డు కలెక్టర్ కార్యాలయం చౌరస్తా సమీపానికి చేరుకోగానే రోడ్డుపైకి ఒక్కసారిగా జింక రావడంతో స్కూటీని ఢీకొట్టింది. దీంతో దంపతులు వాహనం అదుపు తప్పి రోడ్డుపై పడిపోయారు. ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు కాగా, శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలతో పాటు కాలు విరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరికీ చికిత్స కొనసాగుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అటవీ ప్రాంతాలకు సమీపంలోని రహదారులపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ప్రత్యేకించి రాత్రి వేళల్లో అడవి జంతువులు రోడ్లపైకి వచ్చే అవకాశం ఉన్నందున వేగ నియంత్రణ పాటించాలని హెచ్చరించారు.

## సిరిసిల్లలో రోడ్డు ప్రమాదం, కారును ఢీకొట్టిన బైక్.. ఇద్దరికి విరిగిన కాళ్ళు

ప్రజాదివాస్



సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రఘుడు ఎల్లమ్మ గుడి సమీపంలో శుక్రవారం ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రధాన రహదారిపై వెళు_న్న ఒక మారుతి కారును వెనుక నుండి అతివేగంగా వచ్చిన మోటార్ సైకిల్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో వారిద్దరి కాళ్లు విరిగిపోవడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే క్షతగాత్రులుగా పడిపోయారు. ఈ సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని అత్యవసర చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. స్థానిక పోలీసులు చేరుకుని ప్రమాదం జరిగిన తీరుపై దర్యాప్తు చేస్తున్నారు..

## ధాన్యం నిల్వలపై ఉన్నతాధికారుల చేత దర్యాప్తు జరిపించాలి: విపక్షాల విజ్ఞప్తి మల్కపేట ఐకేపీ కేంద్రం నిర్వహణపై విచారణ అవసరం.. వేములవాడలో బీఆర్ఎస్ నేతల డిమాండ్

### చల్మెడ నివాసంలో ప్రెస్ మీట్..

వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 26



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరియు మల్కపేట ఐకేపీ సెంటర్ నిర్వహణపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు పలు కీలక అంశాలను లేవనెత్తారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో కొనరావుపేట, వేములవాడ, రుద్రంగి మండలాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఒక సంయుక్త విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన ధాన్యం కొనుగోళ్లలో రూ. 91 లక్షలు మాత్రమే కాకుండా, దాదాపు రూ. 3 నుంచి రూ. 4 కోట్ల మేర వ్యత్యాసాలు మరియు అక్రమాలు జరిగాయని, దీనిపై నిష్పాక్షికమైన విచారణ జరగాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. మల్కపేట గ్రామంలోని ఐకేపీ సెంటర్ పరిధిలో ధాన్యం బస్తాల రవాణా, నిల్వల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని నాయకులు పేర్కొన్నారు. రాత్రి సమయాల్లో ధాన్యం బస్తాల తరలింపునకు సంబంధించిన అంశాలను, ట్రక్ షీట్ల నిర్వహణలో జరిగిన లోపాలను వారు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఐకేపీ సెంటర్ పరిధిలో తలెత్తిన ఈ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పరిష్కరించే ప్రయత్నం చేయాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో చోటుచేసుకున్న పరిణామాలు అనుమానాలకు తావిస్తున్నాయని వివరించారు. ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించిన కొన్ని దృశ్యాలు (వీడియోలు) కూడా బయటకు వచ్చాయని వారు తెలిపారు. ధాన్యం రవాణాలో భాగంగా రాత్రికి రాత్రే 467 ధాన్యం బస్తాలను సిరిసిల్ల గోదాముకు తరలించే ప్రయత్నం జరిగిందని, అయితే అక్కడికి చేరుకున్న అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి రైతుల ఖాతాలోకి వచ్చే 378 బస్తాలను మాత్రమే లోపలికి అనుమతించారని నాయకులు గుర్తుచేశారు. మిగిలిన 89 బస్తాల విషయంలో తగిన లెక్కలు లేకపోవడంతో వాటిని తిరిగి లారీలోనే ఉంచాల్సి వచ్చిందని, ఈ ప్రక్రియ అంతా స్థానిక నాయకత్వం సమక్షంలోనే జరిగిందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల బాధ్యతల్లో ఉన్న వ్యక్తులకు అధికార పార్టీకి చెందిన ముఖ్య నేతలతో ఉన్న సంబంధాల వల్లే ఇలాంటి లోపాలు జరుగుతున్నాయని, బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారని విమర్శించారు. ఈ ధాన్యం కొనుగోళ్ల వివాదాన్ని పక్కదారి పట్టించేందుకు, స్థానిక ప్రజాప్రతినిధులపై మరియు చల్మెడ లక్ష్మీనరసింహారావుపై కొందరు కావాలనే ఆరోపణలు చేస్తున్నారని, వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని హితవు పలికారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నష్టం కలగకుండా పారదర్శకంగా పనులు జరగాలని, ఎక్కడైనా అక్రమాలు జరిగితే వాటిని దాచకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో ఉన్న నిజానిజాలను నిరూపించుకోవడానికి మరియు రైతాంగానికి నమ్మకం కలిగించడానికి ప్రభుత్వం తక్షణమే ఒక ఉన్నత స్థాయి కమిటీతో పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిరాధారమైన విషయాలతో రాజకీయం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, రుద్రంగి నాయకులు చెప్యాల గణేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, కొనరావుపేట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, మరియు పార్టీ ముఖ్య నాయకులు అంజద్ పాషా, సుంకపాక రాజు, సందీప్, కనకయ్య, పబ్బ మహేష్, ప్రేమ్ చారి, సంజీవ్, ఉప్పులుటి గణేష్ తదితర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## భీమేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు.. ప్రభుత్వ సెలవుతో పెరిగిన రద్దీ వేములవాడలో శివనామస్మరణ: దర్శనాలు పర్యవేక్షించిన ఈఓ రమాదేవి

వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 26



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి క్షేత్రం శుక్రవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. వారాంతపు శుక్రవారానికి తోడు, ప్రభుత్వ సెలవు దినం కూడా కావడంతో ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి సైతం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భీమేశ్వరాలయానికి చేరుకున్న భక్తులు క్యూలైన్లలో వేచి ఉండి, స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన రుద్రాభిషేకం, అన్నపూజ, నిత్య కల్యాణం, చండీ హోమం, కుంకుమ పూజ తదితర విశేష పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మారుమోగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, దర్శనాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) రమాదేవి స్వయంగా ఆలయ క్షేత్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగిన సహాయ సహకారాలు అందించాలని ఆమె అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అధికారుల సమన్వయంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందంతో తిరుగుప్రయాణమయ్యారు.

## ఎనగంటి గ్రామంలో అప్పుల బాధతో వార్డు సభ్యుడి బలవన్మరణం

చందుర్తి మండలం/ ప్రజాదివాస్ జూన్ 26



చందుర్తి మండలంలోని ఎనగంటి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారంతో మనస్తాపానికి గురై గ్రామ 4వ వార్డు సభ్యుడు మెరుపుల రవి (40) తన ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... రవి గతంలో సౌదీ అరేబియాలో ఏడేళ్ల పాటు కార్మికుడిగా పనిచేసి స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. కొంతకాలంగా గ్రామంలో సరైన ఉపాధి లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. దీనికితోడు అప్పులు ఎక్కువవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలోనే శుక్రవారం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య మంజుల, ఇద్దరు కుమారులు ఉన్నారు. వార్డు సభ్యుడి మృతితో ఎనగంటి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. మరణానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## దిశా డైరెక్టర్‌గా గురువిందపల్లి వరప్రసాద్‌కు ఘన సత్కారం

- జిల్లా అభివృద్ధికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




ప్రజాదివాస్
నందిగామ జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణా కమిటీ (దిశ ) డైరెక్టర్‌గా జీడీఎంఎం కళాశాలల అధినేత గురువిందపల్లి వరప్రసాద్ నియమితులైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో డిషా కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని గురువిందపల్లి వరప్రసాద్ అనుభవం సేవాభావంతో కమిటీ మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మేలు చేకూరుస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు గురువిందపల్లి వరప్రసాద్ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు జీడీఎంఎం కళాశాలల ప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మొహరం పర్వదినాన పేద ముస్లిం కుటుంబానికి అండగా నిలిచిన వైసీపీ నాయకులు

ప్రజాదివాస్



నందిగామ మొహరం పర్వదినాన్ని పురస్కరించుకుని నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఆదేశాల మేరకు చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలోని ఓ నిరుపేద ముస్లిం కుటుంబానికి నిత్యావసర సరుకులు బియ్యం మరియు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సేవా కార్యక్రమాన్ని నందిగామ ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరీముల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు పేద కుటుంబానికి అండగా నిలుస్తూ పండుగ వేళ ఎవ్వరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కట్టప్ప మోహిన్ (చింతలపాడు) పూర్ణ జాని రషీద్ శ్రీను తదితరులు పాల్గొని సామాజిక సేవలో భాగస్వాములయ్యారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మత సామరస్యం మానవత్వం సేవాభావమే నిజమైన పండుగ స్ఫూర్తి అని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా పేదలు నిరుపేదలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు

## సోదర భావానికి ప్రతీక మొహర్రం:

- మొహర్రం వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి..



ప్రజాదివాస్
మొహర్రం సందర్భంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం జగిత్యాల జిల్లా ధర్మపురిలో మొహర్రం వేడుకలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పట్టణంలోని నంది చౌరస్తాలో పీరీలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా హిందూ, ముస్లీంలు సోదరభావంతో కలిసి పీర్ల పండుగ జరుపుకుంటారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో భవిష్యత్తు తరాల కోరకు ఇదే సంస్కృతిని కొనసాగించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అశ్వారావుపేట రెవిన్యూ లోబయట పడ్డ..మరో భూ బాగోతం...

- ఖద్దరు చాటున కబ్జా పర్వం
- సర్పంచ్ దంపతుల అరాచకం!
- స్వంత తమ్ముడి భూమికే ఎసరు
- అశ్వారావుపేట రెవెన్యూలో మరో భూ భాగోతం బయటపడ్డ వైనం!
- న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితుడు మనుగొండ సత్యనారాయణ ఆవేదన!



ప్రజాదివాస్
అశ్వారావుపేట : రక్షించాల్సిన వారే భక్షకులుగా మారితే, న్యాయం చెప్పాల్సిన వారే అక్రమాలకు తెరలేపితే ఇక సామాన్యుడికి దిక్కెవరు గ్రామానికి ప్రథమ పౌరుడిగా ఉంటూ ఆదర్శంగా నిలవాల్సిన ఒక సర్పంచ్ దంపతులు, అధికార బలంతో కళ్ళు మూసుకుపోయి స్వంత బంధువుల భూమినే కబ్జా చేసిన అరాచక ఘటన అశ్వారావుపేట రెవెన్యూ పరిధిలో తీవ్ర కలకలం రేపుతోంది. ఎటువంటి హక్కు, ఎలాంటి కాగితాలు లేకపోయినా మాకు తిరుగేలేదు అన్నట్లుగా ఐదెకరాల భూమిని దర్జాగా ఆక్రమించుకుని, ప్రశ్నిస్తే చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్న సర్పంచ్ దంపతుల బాగోతం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అసలేం జరిగిందంటే..బాధితుడు మనుగొండ సత్యనారాయణ కథనం ప్రకారం.. అశ్వారావుపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 108/34 లో గల 5 ఎకరాల భూమిని 22-12-2000 సంవత్సరంలో కొదుమూరి కృష్ణమూర్తి వద్ద నారంవారిగూడేనికి చెందిన మనుగొండ సత్యనారాయణ చట్టబద్ధంగా కొనుగోలు చేశారు. అయితే, ఆ భూమి తనదంటూ చవ్వా సత్యనారాయణ అనే వ్యక్తి స్వాతంత్ర సమరయోధుడి పట్టా పేరుతో వివాదం సృష్టించడంతో, బాధితుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ వివాదం ఇప్పటికీ కోర్టు పరిధిలోనే నడుస్తోంది. మధ్యలో సర్పంచ్ దంపతుల ఎంట్రీ.. బెదిరింపుల పర్వం!కోర్టులో వివాదం నడుస్తుండగానే, సదరు భూమితో ఎలాంటి సంబంధం లేని నారంవారిగూడెం సర్పంచ్ దంపతులు రంగంలోకి దిగారు. బాధితుడు మనుగొండ సత్యనారాయణకు స్వంత బంధువులు అయినప్పటికీ, కనీస మానవత్వం లేకుండా గత ఏడాది కాలంగా సత్యనారాయణను పొలంలోకి అడుగుపెట్టనివ్వకుండా అడ్డుకుంటున్నారు. ఈ భూమి మాదే అడ్డం వస్తే చంపేస్తాం, తన్ని తరిమేస్తాం' అంటూ రౌడీయిజం చేస్తూ, బాధితుడిని భయభ్రాంతులకు గురిచేసి పొలం నుండి వెళ్లగొట్టారు.బాధితుడి కన్నీటి ఆవేదనకష్టపడి కొనుక్కున్న భూమిని కబ్జా చేశారు. ఒకవైపు కోర్టు చుట్టూ తిరగలేక, మరోవైపు నా భూమిని కాపాడుకోలేక నరకయాతన అనుభవిస్తున్నాను. సర్పంచ్ అనే పెద్ద పదవిలో ఉండి ఇలాంటి అక్రమాలకు పాల్పడటం ఎంతవరకు సబబు బంధువులని కూడా చూడకుండా నన్ను రోడ్డున పడేశారని మనుగొండ సత్యనారాయణ తమ ఆవేదన వెలిబుచుతున్నాడు.అధికారులకు వేడుకోలు.. చర్యలు తీసుకునేది ఎప్పుడుసర్పంచ్ దంపతుల అఘాయిత్యాలపై విసిగిపోయిన బాధితుడు మనుగొండ సత్యనారాయణ న్యాయం కోసం స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్, ఆర్డీవో లకు కూడా లిఖితపూర్వకంగా వినతి పత్రాలు సమర్పించారు. తాను కొనుగోలు చేసిన ఐదెకరాల భూమిని తనకు అప్పగించాలని, అధికార గర్వంతో కబ్జాకు పాల్పడిన నారంవారిగూడెం సర్పంచ్ దంపతులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే ఇలా భూకబ్జాలకు పాల్పడటం, ప్రాణభయంతో సామాన్యులు అధికారుల చుట్టూ తిరగడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని, ఇటువంటి అక్రమాలు పునరావృతం కాకుండా ఉండాలంటే, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపించి సర్పంచ్ దంపతుల అరాచకాలకు అడ్డుకట్ట వేసి, బాధితుడు మనుగొండ సత్యనారాయణకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది.

# వరంగల్ బస్ స్టాండ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

- రూ.75 కోట్లతో అత్యాధునిక హంగులతో నూతన బస్ స్టాండ్ నిర్మాణం
- క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.





ప్రజాదివాస్
వరంగల్ నగర ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ.75 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరంగల్ నూతన బస్ స్టాండ్ నిర్మాణ పనులను వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శుక్రవారం ఆయన కుడా అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి నిర్మాణ స్థలాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం వరంగల్ నగర సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. వరంగల్ పాత బస్ స్టాండ్ స్థానంలో అన్ని రకాల ఆధునిక హంగులు, ప్రయాణికులకు అవసరమైన సకల సదుపాయాలతో ఈ నూతన బస్ స్టాండ్ కాంప్లెక్స్ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. గత కొంతకాలంగా వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన లేదా మందకొడిగా సాగుతున్న పనులను వేగవంతం చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు లోపించకుండా చూడాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనుల్లో మరింత వేగం పెంచాలని సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను, అధికారులను ఆయన ఆదేశించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్ బేలు, వెయిటింగ్ హాళ్లు, అత్యాధునిక రవాణా వసతులను సకాలంలో పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా నూతన బస్ స్టాండ్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వరంగల్ నగరాన్ని అద్భుతమైన ఐటీ మరియు పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో మెరుగైన రవాణా వ్యవస్థ ఎంతో కీలకమని, ఇందుకోసం కుడా ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా వెంకట్రామ్ రెడ్డి వెల్లడించారు.

# మెరిసిన మలబార్.. మురిపించిన వజ్రాల ప్రదర్శన

- వజ్రాల వెలుగులతో కరీంనగర్‌కు కొత్త కళ
-మలబార్‌లో డైమండ్ మహోత్సవం ప్రారంభం



ప్రజాదివాస్
కరీంనగర్‌లోని ప్రముఖ ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. జూన్ 27 నుంచి జూలై 5 వరకు నిర్వహించనున్న ఈ ప్రదర్శనలో రోజువారీ వినియోగానికి అనువైన వజ్రాభరణాలు, వివాహ వేడుకల కోసం ప్రత్యేక నమూనాలు, తక్కువ బరువుతో రూపొందించిన ఆభరణాలు, పురుషుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వజ్రాభరణాలను వినియోగదారులకు అందుబాటులో ఉంచినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ ప్రదర్శనను ప్రముఖ ప్రసూతి, స్త్రీరోగ నిపుణురాలు డాక్టర్ సీహెచ్ సునీత ప్రారంభించారు. అనంతరం ఆమె ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వజ్రాభరణాల సేకరణను పరిశీలించారు.సంస్థ తెలిపిన వివరాల ప్రకారం వినియోగదారులకు పారదర్శక ధరల విధానం, తయారీ చార్జీల స్పష్టత, రాళ్ల బరువు, నికర బరువు, ఆభరణాల విలువ వివరాలతో బిల్లు, జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారం, వజ్రాభరణాలకు పూర్తి విలువ, బీఐఎస్ హాల్‌మార్క్ (హెచ్‌యూఐడీ) ధ్రువీకరణ, ఐజీఐ, జీఐఏ ప్రమాణాలతో నాణ్యత నిర్ధారిత వజ్రాలు, తిరిగి కొనుగోలు హామీ తదితర సౌకర్యాలు అందిస్తున్నట్లు వెల్లడించారు.1993లో కేరళలో ప్రారంభమైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రస్తుతం భారత్‌తో పాటు విదేశాల్లో కలిపి 14 దేశాల్లో 445కు పైగా ప్రదర్శనశాలలతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, డెలాయిట్ గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్--2023 జాబితాలో కూడా స్థానం సంపాదించింది.ఈ కార్యక్రమంలో మలబార్ స్టోర్ హెడ్ ఫవాజ్, సేల్స్ మేనేజర్ సోహెల్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఓట్ల తొలగింపే ఎస్ఐఆర్ లక్ష్యం: యాదగిరి సునీల్ రావు

ప్రజాదివాస్

ఓటరు జాబితాను ప్రక్షాళన చేసి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్‌లోని ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఓటరు జాబితాలో బోగస్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉండటం, వలస వెళ్లిన వారి పేర్లు కొనసాగడం వంటి లోపాలను సరిదిద్దేందుకే ప్రభుత్వం ఎస్ఐఆర్ చేపట్టిందన్నారు. రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా పెరగడంతో గ్రామాల నుంచి నగరాలకు పెద్దఎత్తున వలసలు జరుగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ఓటరు జాబితా ప్రక్షాళన తప్పనిసరైందని చెప్పారు. 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు ఉండాలని, దేశ పౌరుడు కాని వ్యక్తికి ఓటరు జాబితాలో స్థానం ఉండదని స్పష్టం చేశారు. ఇంటింటికీ అధికారులు అందించే ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి తిరిగి అందజేస్తే అర్హులైన వారి ఓటుకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.రాజకీయ



విమర్శలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు చేస్తున్న విమర్శలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికేనని సునీల్ రావు ఆరోపించారు. ఎస్ఐఆర్‌ను రాజకీయ పార్టీలు నిర్వహించడం లేదని, పూర్తిగా ఎన్నికల అధికారులు, ప్రభుత్వ యంత్రాంగమే నిర్వహిస్తోందని చెప్పారు. అర్హులైన ఓటును తొలగించే అధికారం ఏ అధికారికీ లేదని స్పష్టం చేశారు.పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల తొలగింపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవాలను ప్రజల ముందుంచకుండా రాజకీయ ప్రయోజనాల కోసం ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఇలాంటి ప్రక్రియ అనంతరమే ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు.

చనిపోయిన వారి ఓట్లు కొనసాగడం సరికాదన్న సునీల్ రావు కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల సమయంలో ఒక వార్డు ఓటరు జాబితాలో 54 పేర్లలో 17 మంది మరణించిన వారి పేర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి లోపాలు కొనసాగితే ఓటింగ్ శాతం పెరగదని, ముందుగా ఓటరు జాబితాను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణలో సుమారు 3.39 కోట్ల ఓటర్లలో 15 శాతానికి పైగా మైనారిటీ ఓటర్లు ఉన్నారని, హైదరాబాద్‌లో వారి శాతం 45 వరకు ఉందని తెలిపారు. మైనారిటీల ఓట్లు తొలగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, అర్హత లేని బోగస్ ఓట్లు మాత్రమే తొలగిస్తామని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి అర్హుడి ఓటు జాబితాలో కొనసాగుతుందని, ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణకు ప్రజలు సహకరించాలని సునీల్ రావు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు బండారి వేణు, కేపీపీ చంద్ర, పొన్నం లక్ష్మీ మొండయ్య, తోట అనిల్, కర్రె అనిల్, బీజేపీ నాయకులు పండగ నాగరాజు, రెడ్డివేణి రాజు, చిగురు రవీందర్, నాగరాజు గురుస్వామి, వాడే వెంకట్‌రెడ్డి, అనిల్, రమేష్ గౌడ్, రాజ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాల రహిత సమాజమే లక్ష్యం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**- హనుమకొండ డీసీసీ అధ్యక్షులు,వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

ప్రజాదివాస్

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ నిరోధక దినోత్సవం సందర్భంగా హనుమకొండలో నిర్వహించిన 2కే రన్‌లో హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ఈ ర్యాలీ ఉత్సాహంగా సాగింది ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన



సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. యువతలో సానుకూల ఆలోచనలు, విలువలు పెంపొందించి మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.మాదక ద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తాయని, తద్వారా సమాజంపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలకు దారితీస్తాయని అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ అక్రమ రవాణాను అరికట్టేందుకు అవగాహన, అప్రమత్తత, సామాజిక బాధ్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు.డ్రగ్ ఫ్రీ తెలంగాణ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరియు యువత పాల్గొని విజయవంతం చేశారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం నీరుకుళ్ల క్రాస్ వద్ద వంటా-వార్పు

**- "మా బడి మాకే కావాలి" అంటూ నినాదాలు**

**- జాతీయ రహదారిపైకి వెళ్లకుండా ప్రజలను అడ్డుకున్న పోలీసులు**

ప్రజాదివాస్

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామానికి కేటాయించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నీరుకుళ్ల, పెంచికలపేట, కేశవాపూర్ గ్రామాల ప్రజలు, మహిళలు, యువకులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. నిరసనలో భాగంగా నీరుకుళ్ల క్రాస్ వద్ద వంటా-వార్పు నిర్వహించి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను పెద్దాపూర్



గ్రామానికి తరలించే ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసిన గ్రామస్థులు, "మా బడి మాకే కావాలి", "పిల్లల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు", "గ్రామానికి మంజూరైన పాఠశాలను తరలించవద్దు" అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాఠశాల తరలింపును అంగీకరించబోమని స్పష్టం చేశారు.ఆందోళనను మరింత ఉధృతం చేస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించేందుకు నిరసనకారులు ముందుకు సాగగా, భారీగా మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి జాతీయ రహదారిపైకి ఎవరినీ వెళ్లనివ్వలేదు.గ్రామానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నీరుకుళ్ల లోనే కొనసాగించాలని, ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ నెరవేరే వరకు ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాలు ప్రజలు మరియు జడ్పీఎస్ఎస్ నీరుకుల్లా పూర్వ విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# పెబ్బేరు పట్టణంలో ఘనంగా ముగిసిన మొహరం సంబరాలు

ప్రజాదివాస్



పెబ్బేరు పట్టణంలో మొహరం సంబరాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. మొహరం సందర్భంగా ఆలములు, పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఊరేగింపులు ప్రశాంతంగా సాగాయి.వేడుకలు సజావుగా జరిగేలా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సంబరాలు విజయవంతంగా ముగియడంతో పట్టణంలో సామరస్య వాతావరణం నెలకొంది.

# మొహర్రం (పీర్ల పండుగ) త్యాగానికి తీర్థం- మంత్రి దామోదర రాజనర్సింహ




ప్రజాదివాస్

అంధకారాన్ని చీల్చిన వెలుగు, న్యాయం కోసం పోరాడిన తెరుగు, కర్బలా నేల రక్తంతో తడిచినా, కలియుగానికి ధర్మ గీతం వినిపించినా! ఇమామ్ హుస్సైన్ వీర కీర్తి, అన్యాయాన్ని ఎదిరించిన ధీర్ఠి, బాధల మార్గమే అయినా సాగారు, నీతి కోసం ప్రాణం అర్పించారు! ఏ గొడవలు లేని గొప్ప సందేశం, మనిషి మనిషికి మానవతా దర్శనం, ముహర్రం కాదు కేవలం ఓ నెల, త్యాగానికి నిలిచిన అక్షర ఘనత వెల! శాంతి, ప్రేమ, సత్యమే మార్గం, కర్బలా చెబుతుంది ఈ పాఠం, హుస్సైన్ వొగ్గలేదు బలవంతానికి, జయం సాధించారే ధర్మపథానికి! అన్ని వర్గాలు కలిసి మెలిసి చేసుకునే పండగ పీర్ల పండగ.పీర్ల పండగ శుభాకాంక్షలు సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు.

# మంత్రి దామోదర్ రాజనరసింహ కృషి ఫలితం ఆందోల్ నియోజకవర్గంలో రూ.16 కోట్ల రోడ్ల అభివృద్ధి పనులు మంజూరు

ప్రజాదివాస్

ఆందోల్ నియోజకవర్గం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనరసింహ ప్రత్యేక చొరవతో చౌటకూర్ మండలంలోని ఎవీ= పరిధిలోని 5 రెవిన్యూ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు




మంజూరు. మొత్తం రూ.16 కోట్లతో దీ రోడ్లు, జజ రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులు చేపట్టనున్న ప్రభుత్వం. వెంకటకిష్టాపూర్, లింగంపల్లి, కోర్పోల్, శివంపేట్, వెండికోల్ గ్రామాల ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందనున్నాయి. 1-వెంకటకిష్టాపూర్ నుండి లింగంపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం పొడవు: 3.00 కి.మీ.అంచనా వ్యయం: రూ.4.50 కోట్లు 2- ఎన్‌హెచ్-161 నుండి సుల్తాన్‌పూర్-కర్పోల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణంపొడవు: 3.00 కి.మీ. అంచనా వ్యయం: రూ.4.00 కోట్లు 3-శివంపేట్ గ్రామంలో సీసీ రోడ్లు మరియు సైడ్ డ్రెయిన్ల నిర్మాణం పొడవు: 0.50 కి.మీ. అంచనా వ్యయం: రూ.1.00 కోటి 4-ఎన్‌హెచ్-161 నుండి శివంపేట్-వెండికోల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం పొడవు: 5.00 కి.మీ. అంచనా వ్యయం: రూ.6.50 కోట్లు ఎవీ= పరిధిలో చేరిన గ్రామాల మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక అడుగు.ఆందోల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజల సౌకర్యాలే లక్ష్యంగా మంత్రి గారి నిరంతర కృషి.

# మొజర్ల హార్టికల్చర్ కళాశాల వార్షికోత్సవంలో డా. జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు

ప్రజాదివాస్

పెద్దమందడి మండలం మొజర్ల హార్టికల్చర్ కళాశాల వార్షికోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం



ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సాగును తగ్గించి తక్కువ నీటితో సాగయ్యే ఉద్యాన పంటల వైపు రైతులు దృష్టి మళ్లించాలని సూచించారు.హార్టికల్చర్ వ్యవసాయ రంగ అభివృద్ధికి కీలకమని, మొజర్లలో హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు వెనుక ఉన్న చరిత్రను వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.వార్షికోత్సవంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, కళాశాల అసోసియేట్ డీన్ వీణ జోషి, అగ్రికల్చర్ డీన్ చినా, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణకు సహకరించాలి

**- 42వ డివిజన్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన యాదగిరి సునీల్ రావు**

ప్రజాదివాస్



కరీంనగర్ నగరంలోని 42వ డివిజన్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తున్న దరఖాస్తు ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించి ఓటర్లతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీఎల్ఓలు అందించే ఫారాలను తప్పనిసరిగా స్వీకరించి, అవసరమైన వివరాలను పూర్తిగా నింపి తిరిగి వారికే అందజేయాలని సూచించారు. ఫారాలతో పాటు తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జత చేయాలని కోరారు.తాజా ఫోటోలు, సరైన వివరాలతో ఓటరు జాబితా మరింత సమగ్రంగా రూపొందుతుందని పేర్కొన్నారు. ఇంటింటికి వచ్చే బీఎల్ఓలకు ప్రతి ఓటరు సహకరించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతం చేయాలని యాదగిరి సునీల్ రావు విజ్ఞప్తి చేశారు.

# మాదిగ పల్లెల్లో చైతన్య యాత్రకు శ్రీకారం

**- దండు వరలక్ష్మి ఆధ్వర్యంలో జంగాల కాలనీలో ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణం..**
**- జూలై 5 వరకు కార్యాచరణ విజయవంతం చేయాలని పిలుపు**

ప్రజాదివాస్

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టిన 'గో టు విలేజ్ - మాదిగ పల్లెలకు తరలండి' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం జంగాల కాలనీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి దండు వరలక్ష్మి ఆధ్వర్యంలో బుడగ జంగాల కాలనీలో ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణానికి ముగ్గు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ



మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణను 30 ఏళ్ల ఉద్యమ ఫలితంగా సాధించుకున్నామని తెలిపారు. ఆ ఫలాలు ప్రతి మాదిగ కుటుంబానికి అందేలా యువతను చైతన్యపరిచేందుకు మే 25 నుంచి జూలై 5 వరకు 'గో టు విలేజ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నూతన కమిటీల ఏర్పాటు, ఎమ్మార్పీఎస్ గద్దెల నిర్మాణం పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు నిర్వహించి వేడుకలను ఘనంగా జరపాలని ఆయన కోరారు.కార్యక్రమంలో దండు వరలక్ష్మి, సిరిగిరి లావణ్య, నూనె ఐశ్వర్య, నూనె సుమలత, ఎలుకపెల్లి పౌలు మాదిగ, తప్పట్ల సంపత్ మాదిగ, నూనె మల్లయ్య, పానేటి రమేష్, నూనె కొమరయ్య, శ్రీహరి రాజయ్య, రామంచి చందు, హస్తం రమేష్, నూనె సంపత్, ముహూర్తం సారయ్య, మోతే శేఖర్, నూనె పోసయ్య, గురిగిరా మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గారం పంచాయతీలో పల్లవాగు చెరువు ప్రక్షాళనకు ఎమ్మెల్యేకు వినతిపత్రం

ప్రజాదివాస్




జగ్గారం పంచాయతీ పరిధిలోని పాలవాగు చెరువు (ప్రాజెక్టు) ఆక్రమణలు, తూము మరమ్మతుల సమస్యల పరిష్కారం కోసం గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామంలోని పల్లవాగు చెరువు గత కొన్ని సంవత్సరాలుగా పూడిక, ఆక్రమణలు మరియు తూము దెబ్బతినడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. చెరువును పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి, ఆక్రమణలను తొలగించి, తూము మరమ్మతులు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మండలం నరసింహారావు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని చెరువును అభివృద్ధి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రాపాక ప్రవీణ్ నియామకం

**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

ప్రజాదివాస్



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కరీంనగర్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రాపాక ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధికారిక నియామక ఉత్తర్వులను జారీ చేశారు. రాపాక ప్రవీణ్ గతంతో మానకొండూర్ మండల అధ్యక్షునీగా పనిచేశారు. ప్రస్తుతం మానకొండూరు మండలం లక్ష్మీపూర్ ఉప సర్పంచ్ గా, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్ హోదాలో కొనసాగుతున్నారు. ఎస్సీ వర్గాల సమస్యలకోసం, జిల్లాలో ఎస్సీ మోర్చా విభాగం మరింత బలోపేతం చేయడానికి,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని రాపాక ప్రవీణ్ ఈ సందర్భంగా తెలిపారు. , పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జిల్లాలో ఎస్సీ మోర్చాను అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని, . తన నియామనకానికి సహకరించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు అందరికీ ధన్య వాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు..

## నెక్కొండ స్మశాన వాటికలో మొక్కలను నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

ప్రజాదివాస్



నెక్కొండ పట్టణ స్మశాన వాటికలో శుక్రవారం దశదిశ ఖర్మ, కీ.శే.లు చల్లా నాగిరెడ్డి జ్ఞాపకార్థంగా వారి కూతురు స్వప్నరెడ్డి కోరిక మేరకు గుండ్రపల్లి గ్రామ నివాసి అంతర్జాతీయ హరిత మిత్ర అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణం పరిరక్షణ. ప్రజలకు పక్షులకు ముందు తరాలకు అవసర నిమిత్తం.రావి జువ్వి మర్రి వేప వెదురు నేరేడు కానుగ మొక్కలను నాటడం జరిగిందన్నారు. వచ్చే సంవత్సరీకం వరకు ఈ మొక్కలను పెంచే బాధ్యత నాదే అన్నారు. ఈ చెట్లు మహావృక్షాలు కావాలని భగవంతుని వేడుకొని మండల నాయకుడుగా పేరు గాంచిన ఆ మహనీయునికి సమ్మయ్య ఘన నివాళులర్పించారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక మొహర్రం పర్వదినం

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- పటాన్చెరులో షర్బత్ పంపిణీ**

ప్రజాదివాస్



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు, గంగా జమున తెహజీబ్ సంస్కృతికి మొహర్రం ప్రతీక అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం పర్వదినం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకులు షకీల్ ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..త్యాగ నిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం. పీర్ల రూపంలోని అమరవీరుల సంస్మరణం.. అన్ని మతాల ఐక్యతకు సఖ్యతకు చిహ్నం మొహర్రం అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, మిరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లు, రెస్టారెంట్లలో గ్యాస్ కొరత కారణంగా పెంచిన

**ఆహార ధరలను వెంటనే తగ్గించాలి**
**- బోయిని శ్రీనివాస్ డిమాండ్...**

ప్రజాదివాస్



కేంద్ర ప్రభుత్వం వాణిజ్య ఎల్ పి జి ( కమర్షియల్ ఎల్ పి జి ) సిలిండర్ల సరఫరాపై ఉన్న పరిమితులను తొలగించిన నేపథ్యంలో, హోటళ్లు మరియు రెస్టారెంట్ల టిఫిన్ సెంటర్ల యజమానులు గతంలో సిలిండర్ల కొరత, అధిక ధరల కారణంగా పెంచిన ఆహార పదార్థాల ధరలను వెంటనే తగ్గించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోయిని శ్రీనివాస్ అన్నారు.సిలిండర్ల కొరత ఉన్న సమయంలో వినియోగదారులపై అదనపు భారం మోపుతూ టిఫిన్లు, భోజనాలు మరియు ఇతర ఆహార పదార్థాల ధరలను పెంచిన హోటళ్లు, ఇప్పుడు పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నప్పటికీ అదే అధిక ధరలను కొనసాగించడం సమంజసం కాదన్నారు.ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని హోటల్ యాజమాన్యాలు సామాజిక బాధ్యతతో వ్యవహరించి ఆహార ధరలను తగ్గించాలని కోరారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత అధికార యంత్రాంగం హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార ధరలపై పర్యవేక్షణ చేపట్టి, ప్రజలకు న్యాయమైన ధరలకు నాణ్యమైన ఆహారం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని బోయిని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## ఆందోల్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మర్రి అరుణ కుమారి నియామకం

**- ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతిఎర్రబెల్లి స్వర్ణ**
**- సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాటాసుధా**

ప్రజాదివాస్



తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ఆమోదంతో మర్రి అరుణ కుమారిని ఆందోల్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్‌ను నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తూ, మహిళలను సంఘటితం చేయడంలో సమర్థవంతంగా పనిచేస్తారనే విశ్వాసాన్ని పార్టీ నాయకత్వం వ్యక్తం చేసింది.ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనరసింహ, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్, ఆందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు మరియు పార్టీ కార్యకర్తలకు మర్రి అరుణ కుమారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మహిళా కాంగ్రెస్ సంస్థ బలోపేతం, పార్టీ అభివృద్ధి, ప్రజాసేవ కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆమె తెలిపారు.

# చాలా సంతోషంగా ఉంది..
# ప్రెగ్నెన్సీపై స్పష్టత ఇచ్చిన సమంత



ప్రస్తుతం తాను గర్భిణీ అన్న విషయాన్ని అగ్ర కథానాయిక సమంత ధ్రువీకరించారు. ఈ క్రమంలో సినిమాలకు కాస్త విరామం తీసుకుంటున్నట్లు తెలిపారు. దీంతో గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల వేదికగా వస్తున్న వార్తలకు స్పష్టత ఇచ్చినట్లు అయింది. సామ్ కీలక పాత్రలో నందినీ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'మా ఇంటి బంగారం'. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.50కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. చాలా కాలం తర్వాత సమంత కమ్ బ్యాక్ మూవీగా అలరించింది.

బుధవారం నిర్వహించిన థాంక్స్ మీట్‌లో సమంత, రాజ్ నిడిమోరు, నందినీరెడ్డి, శ్రీముఖి, దిగంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను గర్భిణీ అన్న విషయాన్ని ధ్రువీకరించడంతో పాటు, ప్రస్తుతం మెటర్నిటీ లీవ్ తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ విషయంలో తాను చాలా సంతోషంగా ఉన్నానన్నారు. సినిమాలకు ఈ ఒక్క విరామం తీసుకుని, మళ్లీ అభిమానుల ముందుకు వస్తానని తెలిపారు.

### ఈ సినిమా నాకు బోనస్: సమంత

"రిస్క్ తీసుకోకపోతే, ఒక సర్కిల్‌లో పరిమితం అయిపోతాం. ఇలాంటి పాత్ర చేయడం నిజంగా ఒక ఛాలెంజ్. ఈ విషయంలో మా టీమ్ చాలా సహకరించింది. అందుకే నా వంతు బెస్ట్ ఇవ్వగలిగాను. ఇక చిరంజీవి గారు ప్రశంసించడం మాకు పెద్ద ప్రోత్సాహం. మా టీమ్‌తో గంటకుపైగా మాట్లాడారు. మన కెరీర్ మన చేతిలో ఉంటుంది. కొన్ని రిలేషన్‌షిప్‌లు సంక్లిష్టంగా ఉంటాయి. అవి మన చేతుల్లో ఉండవు. ఇద్దరి చేతుల్లో ఉంటాయి. ఒక మహిళకు తనపై తనకు నమ్మకం ఉండాలి. అప్పుడే సరైన వ్యక్తిని గుర్తించగలదు. లేకపోతే, తప్పులు జరుగుతాయి. రిలేషన్‌షిప్‌లో ఉన్న వాళ్లకు నేను ఒక సలహా ఇస్తున్నా. ఎదుటి వ్యక్తి మీకు సంపూర్ణత్వం తీసుకురావాలని చూడకండి. మొదట మిమ్మల్ని మీరు పరిపూర్ణ వ్యక్తిగా మార్చుకోండి. ఒకప్పుడు నేను నటించిన సినిమాలు ఏడాదికి మూడు వచ్చేవి. అలాంటిది నా ఆరోగ్య పరిస్థితి నేపథ్యంలో మూడేళ్లు విరామం తీసుకోవాల్సి వచ్చింది. ఈ సినిమా నాకు బోనస్. లేడీ సూపర్‌స్టార్ నయనతార. నేను కేవలం సమంత. నా చుట్టు పక్కన ఉన్న మహిళలు నాలో స్ఫూర్తినింపుతూ వచ్చారు" అని సమంత అన్నారు.

### అందుకే నేను డైరెక్ట్ చేయలేదు: రాజ్ నిడిమోరు

ఈ సందర్భంగా ఈ స్టోరీ క్రియేటర్ రాజ్ నిడిమోరు మాట్లాడారు. "ఫ్యామిలీమ్యాన్', 'స్త్రీ' ప్రేక్షకుల ఆదరణ పొందాయి. అయితే, ఈ సినిమాకు వచ్చిన ప్రశంసలు ఏ మూవీకి రాలేదు. ఇది చాలా స్పెషల్. ఈ సినిమా విషయంలో కాస్త ఒత్తిడి ఉంది. అనుకున్న బడ్జెట్‌లో వేగంగా మూవీ తీద్దామనుకుని రంగంలోకి దిగాం. షూటింగ్ కూడా చేశాం. నేను డైరెక్ట్ చేయకుండా నందినీ రెడ్డికి ఇవ్వడం వెనుక కారణం కూడా ఉంది. సిరీస్‌లు చేసే కొద్దీ పాత్రలు మారిపోతూ ఉంటాయి. అందుకే క్రియేటర్ అని పెట్టుకుంటాం. మేము కొన్ని, ఇంకొన్ని వేరే వాళ్లు దర్శకత్వం వహిస్తారు. ఇందులో కూడా టీమ్ వర్క్‌గా చేశాం. సినిమా ఆసాంతం ఆమెతో కలిసి పనిచేశా. చాలా సున్నితంగా డిజైన్ చేసి, తీసుకురావాల్సిన జర్నీ ఇది. ఈ విషయంలో నందిని పర్‌ఫెక్ట్ పార్ట్‌నర్. కమర్షియల్ సినిమాల్లో లాజిక్‌లు పక్కన పెట్టేయొచ్చు. అలా ఆలోచించే నేను, డీకే స్క్రిప్ట్‌లు రాసుకుంటాం" అని రాజ్ అన్నారు. 'ఓ బేబీ'తో పోలిస్తే, సమంత ఇందులో పూర్తిగా భిన్నంగా కనిపించారని, 'ఫ్యామిలీమ్యాన్' నుంచి సమంతలో ఆ మార్పు వచ్చిందని దర్శకురాలు నందినీ రెడ్డి అన్నారు. అదే ఈ సినిమాలోనూ కనిపించిందని తెలిపారు.



# రామ్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో కొత్త సినిమా!

రామ్ పోతినేని ప్రధాన పాత్రలో నటిస్తూ తొలిసారి మెగా ఫోన్ చేపట్టి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆరాపో23'(వర్కింగ్ టైటిల్). రాపో సినిమాటిక్స్‌బ్యానర్‌పై కృష్ణ పోతినేని నిర్మాణంలో ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రామ్ కెరీర్లోనే అత్యధికంగా దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించనున్నట్లు తెలుస్తోంది.అత్యున్నత సాంకేతిక విలువలతో, ఓ విభిన్న నేపథ్యంలో తెరకెక్కించనున్న ఈ సినిమా కోసం జాతీయ స్థాయిలో పేరుగాంచిన టెక్నీషియన్లను ఎంపిక చేసుకున్నారు. జాతీయ అవార్డు గ్రహీత అయిన తిరు ఈ సినిమాకు ఛాయాగ్రాహకుడిగా ఉన్నారు. ఈ చిత్రంలో పోరాట ఘట్టాలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందట. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేలా ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్ నేతృత్వంలో వాటిని చిత్రీకరించనున్నారు. అనుభవజ్ఞుడైన ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్.ప్రకాశ్ ఈ సినిమా కోసం హైదరాబాద్ శివారులో పలు సెట్లను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం.

ఇందులో వీర అనే పాత్రలో రామ్ స్టైలిష్‌గా కనిపించబోతున్నారు. ఆయన పాత్రకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన లుక్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ భారీ చిత్రంలో రామ్ సరసన నటించే నాయికను ఖరారు చేయాల్సి ఉంది. ఆ పాత్ర ఎవరిని వరిస్తుందో చూడాలి.



# 'సర్దార్ 2'... సెప్టెంబరులో!


కార్తి కథానాయకుడిగా... పి.ఎస్.మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సర్దార్ 2' విడుదల ఖరారైంది. సెప్టెంబరు 10న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టుగా సినీ వర్గాలు బుధవారం ప్రకటించాయి. కార్తి - పి.ఎస్.మిత్రన్ కలయికలోనే ఇదివరకు వచ్చిన 'సర్దార్'కి కొనసాగింపుగా తెరకెక్కుతున్న చిత్రమిది. మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ కథానాయికలు. ఎస్.జె.సూర్య ఓ శక్తిమంతమైన పాత్రని పోషిస్తున్నారు. ఎస్.లక్ష్మణ్‌కుమార్, ఇషాన్ సక్సేనా నిర్మాతలు. ప్రత్యేకమైన పోస్టర్‌తోపాటు విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. యాక్షన్ ప్రధానంగా భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: జార్జ్ సి.విలియమ్స్, సంగీతం: సామ్ సీఎస్, కూర్పు: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైన్: రాజీవ్ నంబియార్, స్క్రీన్‌ప్లే: నంబి.

# మోహన్‌లాల్‌తో భాగ్యశ్రీ?




'మిస్టర్ బచ్చన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యింది అందాల తార భాగ్యశ్రీ బోర్సే. తనదైన నటనతో కుర్రకారుని అలరించే ఈ భామ.. ఇప్పుడు మలయాళ చిత్రపరిశ్రమలో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. అగ్రహీరో మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఎల్367' (వర్కింగ్ టైటిల్). విష్ణు మోహన్ తెరకెక్కిస్తున్నారు. ఈ మధ్యే ప్రకటించిన ఈ సినిమాలో నాయికగా భాగ్యశ్రీ బోర్సేని ఎంపిక చేసిందట చిత్రబృందం. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, వచ్చే నెల నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# పౌరాణిక పాత్రలో సల్మాన్?



దేశభక్తిని చాటుతూ యుద్ధంలో వీరోచిత పోరాటం చేసే సైనికుడిగా త్వరలోనే 'మాతృభూమి' చిత్రంతో తెరపై సందడి చేయనున్నారు బాలీవుడ్ అగ్రహీరో సల్మాన్ ఖాన్. ఇటీవలే ఆయన తదుపరి సినిమాని దర్శకుడు వంశీ పైడిపల్లితో కలిసి 'ఎస్‌వీసీ63'(వర్కింగ్ టైటిల్) పేరుతో పట్టాలెక్కించారు. తాజాగా ఆయన మరో ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీని కోసం సల్మాన్ 'రంగ్ దే బసంతీ', 'భాగ్ మిల్ఖా భాగ్' లాంటి చిత్రాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాకేశ్ ఓం ప్రకాశ్ మెహ్రాతో చేతులు కలిపారని సమాచారం. ఎప్పట్నుంచో నటుడు, దర్శకనిర్మాత ఫర్హాన్ అక్తర్ ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి సల్మాన్ ఓ భారీ బడ్జెట్ పీరియాడిక్ చిత్రం చేయనున్నారని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా సల్మాన్ సన్నిహిత వర్గాలు "సల్మాన్ భారీ తరహా ప్రాజెక్ట్‌లను అంగీకరించాలని చూస్తున్నారు. రాకేశ్ ఓం ప్రకాశ్ మెహ్రా స్క్రిప్ట్ విన్నారు. ఆ పాత్ర సల్మాన్‌కు ఎంతగానో నచ్చింది. చరిత్రలో అత్యంత ప్రజాదరణ పొందిన పాత్రని సల్మాన్ ఇందులో పోషించనున్నారు. ఈ పాత్రని తెరపై తీర్చిదిద్దేందుకు రాకేశ్ అయితేనే న్యాయం చేస్తారని నమ్మారు. ఈ చిత్రం కోసం సల్మాన్ తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకుని సన్నద్ధం అవుతార"ని తెలిపాయి. ప్రస్తుతం నిర్మాణసంస్థతో చర్చలు జరుగుతున్నాయని, అన్నీ సవ్యంగా కుదిరితే రాజ్ అండ్ డీకే తెరకెక్కించనున్న సూపర్ హీరో కామెడీ చిత్రీకరణ పూర్తి అయిన వెంటనే 2027 వేసవికి ఈ చిత్ర షూటింగ్ ప్రారంభించనున్నారని బాలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో ఆయన ఓ పౌరాణిక యోధుడి పాత్రలో కనిపించనున్నారనే వార్త నెట్టింట చక్కర్లు కొడుతుంది.

# విడుదలకు రెడీ



'నువ్విలా', 'జీనియస్' లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల్ని అలరించారు యువ కథానాయకుడు హవీశ్. ఇప్పుడాయన 'నేను రెడీ' అంటూ తెరపై సందడి చేయడానికి చకచకా సిద్ధమవుతున్నారు. త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హవీశ్, కావ్య థాపర్ జంటగా నటించారు. నిఖిల కోనేరు నిర్మాత. ఇటీవలే చిత్రీకరణను ముగించుకున్న ఈ చిత్రం తాజాగా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్ని కూడా పూర్తి చేసుకున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. జులై మూడో వారంలో దీన్ని థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు, వచ్చే వారం ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించాయి. కుటుంబం, వినోదం, ప్రేమ లాంటి అంశాలతో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, హరితేజ తదితరులు కీలక పాత్రలు పోషించారు. గురువారం హవీశ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఓ ప్రత్యేక పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.